# ఆశోపహతురాలు!

* రచన: 'రమ' *



'ఏడవకు ప్రభా! ఇలా చూడు–నీవలా ఎదుటే కుళ్ళి కుళ్ళి దుఃఖిస్తుంటే ఎలా సహించగలను?–ఈ ఆకస్మిక సంఘటనకి ఎవరు బాధ్యులు? యిలా వుంటుందని ఎప్పుడైనా ఊహించామా! అమ్మ లేక పోయినా ఆ కొరతను నేనే తీర్చాలని ఎంత ప్రయత్నంతో, అపరిమిత ఆశలతో నిన్ను పెంచాను...కళ కళ లాడుతు మూడు పువ్వులు ఆరుకాయలుగా వున్న నీ సంసారాన్ని చూస్తు, నీ సౌభాగ్యానికి మురిసిపోతూ జీవించాలనుకున్నాను. కాని ..ప్రభా! నా ఆశ భగ్నమైంది.నిన్నిలా చూస్తుంటె నాగుండె తరుక్కు పోతుంది...నీకు నే నెలా ధైర్యం చెప్పను? తల్లీ!..' అంటున్నా వినిపించుకోకుండా, బెర్తుపై పొర్లి పొర్లి రోధిస్తున్న కూతురును చూస్తూ, ఆ ముసలి తండ్రి కన్నీరు ఆపుకో లేక పోతున్నాడు.

'చెప్పండి, నాన్నా! నేనేమి పాపంచేశాను? మల్లెలు పూచే నా సంసారాన్ని ఎందుకలా కూలద్రోశాడు.? నా సర్వస్వం కోల్పోయి శాపగ్రస్థురాలుగా ఎందుకు బ్రతకాలి? దేని కోసం? ఎవరి సాన్నిధ్యం కోసం?' అంది దుఃఖోద్వేగంతో ప్రభావతి:

'పోయిన వాళ్ళతో బాటు మనమూ పోతామా?... కాస్త నిదానంగా ఆలోచించమ్మా!'

'నాన్నా! దేవుడు [illegible] ఎందుకు?...వారు లేని నా బ్రతుకెందుకు? ఏమని ఆలోచించను? [illegible] వెళ్ళిపోతాను. నాకు వారి సాన్నిధ్యం కావాలి!' అని పచ్చిగా ఏడుస్తూ [illegible] బోయింది. పాపమా తండ్రి బ్రద్దలవుతున్న గుండెల్ని బిగబట్టుకుని, కూతురును అడ్డగించి వారించాడు.

'ప్రభా! నన్నొంటరి వాణ్ని చేసి పోతావా? చూడమ్మా! నా కోసం...నిన్ను పెంచిన తండ్రికోసం.? బ్రతకలేవా, అమ్మా!' అంటూ ఆమెను అక్కున చేర్చుకుని, దుఃఖాన్ని నిగ్రహించుకోవాలనుకున్నా ఆయనకది సాధ్యం కాలేదు. గుండెల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలయినా [illegible]–ఎవరి నెవరు ఓదార్చుకోగలరు...?

అది ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్. ఇరవయ్యేళ్లు నిండిన పసిడి యవ్వనంతో, పెళ్ళయి ఒక సంవత్సరం నిండకుండానే–భర్తను ఆకస్మిక ఏక్సిడెంట్‌లో కోల్పోయిన అభాగిని ప్రభావతి:–వైధవ్యం ప్రాప్తించిన కూతుర్ని స్వగ్రామం తీసి కెళ్తున్నాడు, తండ్రి! ప్రపంచమంతా అంధకార బంధురంగా ఉంది వారికి. పరిసరాలను గమనించే స్థితిలో లేరు. వెన్నెల కాంతులు చిమ్మే బుగ్గలు, కన్నీటి ధారలతో నిండిపోయి, కరిసిన కను రెప్పలు బరువుగా వాలిపోతున్నాయి, సంస్కార విహీనమైన జుట్టు కుంకుమ రేఖలకు దూరమైన నుదురు, ఆమె దైన్య పరిస్థితిని ప్రతి బింబింప చేస్తున్నాయి. ఆ కంపార్టుమెంట్‌లో ఉన్న మరో జీవివారి మీద దృష్టి నిలపక పోయినా, వారి సంభాషణ ఆమె అంతరంగాన్ని కలచి వేసింది. అసలు విషయమేమిటో! యించుమించు అరమైన తరువాత ఆ స్త్రీ మైనంలా కరిగిపోయింది. అంత చిన్న వయస్సులో భర్తృవిహీనైన పడతి మొహాన్ని తదేకంగా వీక్షించింది నీలాదేవి.

ప్రభావతి కుడి బుగ్గపైన ఉన్న పుట్టు మచ్చ ఆమె వరినోకి గుర్తుచేయ బోయింది. అంతలోనె యాభై యేళ్లపై బడ్డ ప్రభావతి తండ్రి రూపాన్ని యింతకు పూర్వం ఎక్కడో చూసినట్లనిపించింది. అజ్ఞాతమై పోవిస్సు విజృంభించి ఉవ్వెత్తు మంటలు ప్రస్తుతాన్ని దహించి వేసి గతంలోకి, తీసుకెళ్ళినాయి. ఆమెలోని నిర్లక్ష్యము, అతిశయం అనే పదాలను తొలగించి, చల్లారని తృష్ణ హృదయాన్ని దావానలంవలె భస్మీపటలం చేయబోయింది. కళ్ళముందు గోచరిస్తున్న భయంకర దృశ్యాన్ని దర్శించలేక, వేదన అణచుకో లేక–అంతే!–

* * * *

కారు చీకటి చీల్చి వెలుగు రేఖ ప్రవేశించినట్లు, మెల్లగా కనురెప్పలు విప్పిందామె. పరిసరాలు ఒకసారి పరికించి తన చుట్టూ ఉన్నజనాన్ని వీక్షించింది. ఆమె స్మృతికోసం ఎదురుచూస్తున్న వారి ముఖారవిందాలు, సంతోషంతో విప్పారినాయి. ఒకరికంటె ఒకరు ఆతురతను కనబరచ సాగారు.

'నాకేమైందీ?'_నీరసంగా ప్రశ్నించింది నీలాదేవి.

'మీరు రైల్లో స్పృహ తప్పి పడిపోతే, హాస్పిటల్లో చేర్చారు' అన్నారొకరు.

'ప్రస్తుత మెలా ఉంది?'

'ఎందుకలా పడిపోయారు.'_అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తుంటె_

'నాకేమి తెలియదండి' అంత కంటె మరోమాట ఆమె నోటినుంచి పెదలు రాలేదు. సంవత్సరాల తరబడి ఏ వ్యాధి ఆమెను యింతగా నీరసింప చేయలేదు. కాని, ఒకేక్షణం అగ్ని భాండం బ్రద్దలయిన ఆ క్షణం ఆమెను నిర్వీర్యత ఆవరించిందని చెప్పక తప్పదు.

'ఈ ఆత్మీయతను కనబరచే వీరంతా ఎవరు?...తన డబ్బుకు దర్జాకి దాసోహ మనే మూషికాలు! మమతను పెంచుకుని, అనురాగాన్ని చిమ్మే హృదయమే దైనా ఉందా?...లేదు_తన కోసం నిజంగా ఒక్క కన్నీటి బొట్టు రాల్చగల ఆత్మీయత వీరిలో ఏ కోశానైనా దాగి ఉందా?...అంతా నటన!_కుటిల గౌరవం ప్రదర్శించడమే తప్ప_వాస్తవికమైన అవ్యాజానురాగమేది? గాయాలతోను, గాట్లతోను, చిత్రవధకు గురియైపోయిన తనను విశ్వమూర్తి ఎందుకిలా_యింకా ఎండిపోయిన గుండెలనుంచి రక్తాన్ని పిండటానికి ప్రయత్నిస్తున్నాడు. ఆలోచనలతో ఆమె మనస్సు కల్లోలితమైంది. ఏకాంతాన్ని వాంచించింది, అందుకే!

'నాకు కొంచెంసేపు ఏకాంతం, కావాలి' అనగానే ఎక్కడి వాళ్ళక్కడ వెళ్ళిపోయారు. ఆ నిశ్శబ్ద వాతావరణంలో భీకర తుఫాను మరింత నృత్యం చేయసాగింది.

* * * *

వేడి యినుముపై దెబ్బ కొడితేనే, వలచినట్లు వంచుకోవడం సాధ్యం. తరుణ వయస్సులోని, ఆలోచన, అనురాగం, అనంత దూరంలో అందినట్టు అగుపించితే ఆనంద వాతావరణకోసం ప్రతి హృదయం స్పందిస్తూనే ఉంటుంది. కొందరికది ఓయాసిస్సు_మరి కొందరికి ఎండ


WECO

మోటార్లు - పంపులు
మరియు
మోనో బ్లాక్‌లు

* చక్కని పరుగు.
* చిరకాల మన్నిక.
* ఖర్చులో తక్కువ.

మా తయారింపులు

* ఎలక్ట్రిక్ మోటారులు.
* సెంట్రిఫ్యూగల్ పంపులు.
* డొమెస్టిక్ పంపులు.
* మోనోబ్లాక్ సెట్స్.



: వివరములకు :

గ్రామ్స్:-''టెర్మినల్స్'' ఫోన్ : ఆఫీసు:-82/206, రెసిడెన్స్:-32510

వేక్‌ఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెని

పీలమేడు [తపాలు పెట్టె, నెం. 847] కోయంబత్తూరు-4

మాని. సంపూర్ణంగా చేరుకుంటేగాని, నిజావస్థ సృష్టీకరించబడదు. ఎడారి సైకతాలలో పరుగుడే, శ్రమగాని తెచ్చుకున్నానని తెలిసి, వెనక్కి ప్రయాణించాలనుకుంటె శక్తి చాలదు. గమ్యాన్ని, అధిగమించాలనే ఆశతో పరుగడితే, ఎడారి సైగానులకు బలికాక తప్పదు. యివి నగ్న సత్యమే! నిత్యనూతనంగా చరిత్రలోను, భూత భవిష్యద్వర్తమానాల్లోను, సంభవిస్తున్నదే! అయినా,-'ఆశ' అనేది చావక, పురికొలిపి పేరాశతో పెద్ద ముప్పె కొని తెస్తుంది.

పచ్చని పైరు పంటల మధ్య-వెచ్చని మమతానురాగాలతో నిష్కపటమైన పల్లెప్రజల స్నేహబాంధవ్యాల సాయంతో పెరిగింది-'మైథిలి'! నిండు పూర్ణిమనాటి శశాంక ముఖబింబం, నల్లని తుమ్మెదల బోలె నిడివైన వేణీభరం, గాలికి ముంగురులు లాస్యంగా నృత్యం చేస్తుంటే, వన్నెతో శోభిస్తున్న ఫాలం, కమలాల రేకులవంటి కళ్ళకు కాటుక రేఖ, చవితి చందుని బోలి వంకరగా వున్న కనుబొమలు, అందాన్ని ద్విగుణీకృతం చేస్తుంటే-లలాటంలో అరుణ తిలకం ఆహ్లాదాన్ని చిమ్ముతుంది.

కెందామరలు విరసిన పెదాలు పాల మీగడ దాచుకున్న బుగ్గలు, పరవం చేస్తున్న గడ్డం, శంఖువును మరిపించే కంఠం, ఆరోగ్యాన్ని చూపిస్తున్న యవ్వన శోభతో మురిసిపోతుంది. మెరుపు తీగెలా వంపులు తీర్చి అందాలు కూర్చిన ఆమె ఒక అప్సరస అంటె తప్పు కాదేమో!?

అలాటి మైథిలి అమ్మకు ప్రాణం! తండ్రికి ప్రేమ. తాతయ్యకు అనురాగం. ఆమె పెరిగిందొక దివ్య వాతావరణంలో!

అయిదవ ఫారం వరకు చదివి స్కూలు మాని రోజూ తాతయ్యవద్ద రామాయణ మహాభారతాలు చదువుతూ, త్యాగరాయ అన్నమాచార్యుల కృతులు క్షుణ్ణంగా నేర్చింది.

సంధ్యా కాంత ప్రకృతిని చేరబోయే ఆహ్లాద వాతా

WECO

• సెంట్రిఫ్యూగల్
• బెల్ట్ డ్రివన్ పంపులు
మరియు
విడి భాగములు.

♦ చక్కని పరుగు.
♦ చిరకాల మన్నిక.
♦ ఖర్చులో తక్కువ.

♦

మీ వ్యవసాయాభివృద్ధికి
మా పంపులను ఉపయోగించి
అధిక పంటలను
పండించండి.

♦



: వివరములకు :

ఫోన్ :-82/206 P. P.    రెసిడెన్స్ :-32510 & 32866

వీకో ఇండస్ట్రీస్
పీలమేడు : : కోయంబత్తూరు-4

వరణంలో వాహ్యాళికి వెళ్తుంటుంది అప్పుడప్పుడు. ఆనాడూ ఆలాగే బయలుదేరబోయింది.

'మైథిలీ! ఈ వయసులో ఈ షికారులు ఏమిటమ్మా చక్కగా యింటిలోనే కబుర్లు చెప్పుకో గూడదా?' అంది తల్లి ముందుకు అడుగిడ బోతున్న మైథిలిని వారిస్తూ.

'ఏమిటో_కాసేపు అలా పైర్లలో కూర్చుంటే ఆనందంగా వుంటుంది. సాయంకాలపు సౌందర్యం యిచ్చే సంతోషం యీ కబుర్లు చెప్పుకోవడంలో లభిస్తుం అమ్మా?'

'అయినా, ఒంటరిగా వెళ్ళడం అంత మంచిది కాదమ్మా' అంది తల్లి.

'రోజా నాతో ఎవరొస్తున్నారని ....ఈ రోజు నాతో విచిత్రంగా మాట్లాడుతున్నావమ్మా!'

చిన్నగా నవ్వుతుని కాలం పరుగులు తీస్తుంటే, పుట్టిన వాళ్ళెప్పుడు పసిపిల్లలుగా వుండరు. పసి బిడ్డలు పడుచు వాళ్ళుగాను, పడుచులు వృద్ధులుగాను స్థాన భ్రంశం చెందుతూనే ఉంటారు. నువ్వు పూర్వంలా చిన్నపిల్లవి కాదు, అందునా ఆడపిల్లవి_అందమంతా నాదే నన్నట్లున్న నిన్ను ఒంటరిగా విడవాలంటే ఎలాగో ఉంటుంది. వయస్సులో నున్న ఆడపిల్లను ఒకర్తిని పంపడానికి ఏ తల్లి మనస్సు అంగీకరించదమ్మా!' అని ముగించింది సుదీర్ఘమైన జవాబును. ఏదో జవాబును మైథిలోకి స్ఫురింప చేయాలని.

'కాని_ఆ భయం నీకేమి అక్కరలేదమ్మా!_యిప్పుడే ఒక గంటలో, చీకటి పడకముందే వచ్చేస్తాను. వెళ్ళమంటావా, అమ్మా!' అంది తల్లి కళ్ళలోకి జాలిగా చూస్తు.

'పిచ్చితల్లి వయస్సు పెరిగిందే కాని, మనస్సు ఎదగలేదు. సరే, వెళ్లిరా?' అంటు కూతురి తల నిమిరింది. ప్రేమగా.

తల్లి అనుజ్ఞతో కొబ్బరితోటలోకి దారి తీసింది మైథిలి. నిటారుగా నిండిన కొబ్బరి బొండాలలతో, అమోఘమైన ఆత్మబలాన్ని వోడించి వాత్సల్య నిధిలో దాచుకున్న మాతృమూర్తిలా రూపు రేఖలు దిద్దుకున్నాయి. మైథిలీ దృక్పథంలో!రోజా ఆమె ఆలోచనలు దూరపు కొండలపై నీలాల నింగిని గురించి, జలపాతాల, విహాయసాల గురించి_సాగేవి. కాని ఎప్పుడూ తన్ను తాను గురించి యోచించేది కాదు. అయినా యీ రోజుమాత్రం అమ్మ అప్రయత్నమైన మాటలు మైథిలి ఆలోచనలను మరోదారిని పట్టించాయి.

నిజమే!_అమ్మ చెప్పినట్లు తనలో రోజు రోజుకు ఏవో ఆశలు, క్రొత్త కోరికలు, మధురిమ నిండిన మానస వీచికలు ఉత్పన్నమవుతున్నాయి. బుగబుగ ఎదిగిపోతున్న పిల్లలు వికసిస్తుంటే, జీవిత వసంతానికి నాంది పథంలా ఉంది.

అణువణువులోను, అప్పుడప్పుడు ఏవో నయాగార జలధారలు_ఆకాశ గంగ ఆర్భాటంతో కోరికల మధు




మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు!!

శాంతి డైమండ్స్

*

రసాయనిక వజ్రాలను తయారించుటలో
ప్రసిద్ధి చెందియున్నాము.

వివరములకు

బి. కె. ఎన్. కన్నన్ & బ్రదర్స్,

నెం. 37, పెద్ద సౌరాష్ట్ర వీధి : : తిరుచిరాపల్లి-8.

కళకళంగా మార్చివేస్తున్నాయి. అంతే కాదు; కనీ, కనపడని మసక వెలుగులో కోటి విపంచి స్వరాలు ధరిదాపుల్లోనే విన్పిస్తున్నాయి, వీనుల కింపైన శ్రుతి మై మరపించి మతినే చెదరగొడుతుంది. ఇదంతా మానసికోద్వేగం—ఆ అనిర్వచనీయమైన ఆనందం—శాశ్వత మనిపించే యవ్వనం—అబ్బా! భూతభవిష్యద్వర్తమానాల్లో... ఎంత వ్యత్యాసం?...నిన్నటి పాపతోను.

—నేటి వసంత బాల! రేపటి యిల్లాలు కావాలి కాబోలు—

—అని తల్చుకుంటుంటె, ఆమె కపోలాలు అరుణిమను దాల్చాయి.

* * *

అది స్వగతమే అయినా స్త్రీ సహజమైన సిగ్గు—కాల సహజమైన మార్పు—మైథిలిని దీర్ఘ సంఘర్షణలోకి పడద్రోశాయి. దినకరుడు పశ్చిమాద్రి చాటుకతప్పుకోగానె, నిశిథ కన్య ఒక కంటచూసి ముద్దుగా తన నావరించడం గమనించలేదు మైథిలి—ఈ లోకంలో లేదు. తరుణ చైతన్యంతో అనురాగ లోకాన్ని శోధిస్తూ పయనించింది. సౌఖ్యస్పందనతో—అంతర్వ్యపు పూసెజ్జలో పూగిసలాడింది ..ఆమే మానసం. క్రొత్తని ఊహాలతో, అమృతపు మాటలతో ఆకాశ మార్గాన పయనిస్తుంది.

అంతలోనె బలమైన హస్తమేదో ఆమె భుజాన్ని, పట్టుకుంది. మధుర స్మృతులను చెఱచి ఉత్కంఠతను ఊనూరు మనిపించింది. తన్ను అనుభూతుల మహాస్రవంతి నుంచి తప్పించిందెవరా? అని చూసింది. అప్పటికే తనను పూర్తిగా కబంధ హస్తాలలో యిరికించుకుంటున్న ఆకారాన్ని—ఒళ్లు—ఝల్లు—మంది. అంతే కాదు. గుండెలు గుబగుబలాడాయి. మిన్ను విరిగి నేల కూలిందేమోనని భ్రమించి దిక్కులు చూడసాగింది. భీతితో—భుజాల పైనున్న కరాలు యింకా బిగించబడ్డాయి.

'ఎవ్వరు మీరు? నాపై ఎందుకీ దౌర్జన్యం చేస్తున్నారు' అడిగింది కంపిత స్వరంతో. కాని, ఆతనికి వినిపించిందో లేదో? దౌర్జన్యానికి, దోపిడికి, బలాత్కారానికి ఆలవాలమైన ఆ కారు చికట్లో అతనెవరో గుర్తించలేక పోయింది, శోకించి ఎన్నోవిధాల బ్రతిమాలింది. అయినా వినలేదా మానవాకారం, క్రమంగా, సంపూర్ణంగా ఆక్రమించుకుందా మెని, నెత్తుటి మడుగులో,ముళ్ళ కంచెలో దొర్లించినట్లుగా వేదన పొందింది, భరించలేక 'కెవ్వు'—న కేక వేసింది—అంతే—!

ఆ వికృత వాదంతో పాపానికి, తాపానికి, అతీతం—శిథమున్నా—చైతన్య స్మృతిని కోల్పోయింది.

కళ్ళు తెరవగానే, ఎదురుగా తల్లి—తండ్రీ—తాత, అందరూ తన మేలుకువ కోసమే నిరీక్షించడం చూసి తానింట్లోనే ఉన్నానని తెల్సుకుంది. తల్లిచూపులో జాలిగా చూపు కలిపింది. ఆమె కళ్లు అశ్రుభరితాలై, జలజల ప్రవహింప చేస్తుంటె 'చెబితే విన్నావు కాదు—ఎందుకలా వెళ్లావు మైథిలీ!—మరెందు కలా పడి పోయావు' అని అడిగింది తల్లి.

కొద్ది నిమిషాల తరువాత తేరుకొని జరిగిన విషయాన్ని చెబుతామనుకొని, చెప్పలేక పోయింది.

కాని—తరచి తరచి అడుగుతుంటె 'నా ప్రక్కనుండి పాము పోతుంటె భయపడి, పరుగెత్తబోయి రాయి తాకి పడ్డాను—అంతే, నాకేం గుర్తులేదండి.' పాపమా, తల్లిదండ్రులు నిజమేనని నమ్మారు. ఎన్నిమార్లు చెప్పాలనుకున్నా, గొంతుపైకి పెకిలేది కాదు. పరధ్యానంతో—అన్యమనస్కంగా రోజులు గడుపుతూంటె — అన్నం సహించేది కాదు. ఒకరోజు వాంతి చేసుకుంది, ఈ విషయం తల్లికి తెలియగానె నిలవదీసి అడిగింది; ఏమిటని?

మా హృదయపూర్వకమైన దీపావళి అభివందనలు




వీనస్ నిట్టింగ్ కంపెని

తిరుపూరు (S. I.)

జరిగింది చెప్పక తప్పలేను. గుండెలు బాదుకుంది! తల్లి! పరువు, మర్యాదగల ఈ కుటుంబానికి కళంకం వచ్చిందని, వ్యథ చెందాడు తండ్రి!

తల్లి దండ్రుల దుఃఖాన్ని చూడలేక, ఇకపై తనభారం తగ్గించడానికి–రాత్రికి రాత్రి గమ్యంలేని బాటసారిగా పయనించింది...ఎక్కడికో తెలియదు? ఎందుకో తెలియదు?–ఆశా సౌధాలు, నేలకూలి యిసుక రాసులైనాయి. యిక మిగిలింది జీవితం నుండి పారిపోవడం. అంతకంటె శరణ్యం లేదు. అందు కుద్యుక్తురాలైంది, కాని–తనలో కదులాడుతున్న జీవి......

'అమ్మా! నన్ను మార్గ మధ్యంలోనే రూపు మాపుతావా? నన్ను ఈ లోకంలోకి రానీయవా నీకు తీయని కథలు–చల్లని మాటలు చెపుతానమ్మా! అప్పుడు ఈ బాధ లేవీ నీ కుండవమ్మా!' అని కడుపులో తిరుగుతున్న బిడ్డ రోదిస్తున్నట్టనిపించింది. ఆమె స్త్రీ ప్రకృతి సహజమైన, కట్టలు త్రెంచుకుని ప్రవహించే మాతృత్వానికి అతీతురాలు కాలేకపోయింది.

'నిజమే! తాను ఆత్మహత్య చేసుకోగలదే కాని... మరో ప్రాణిని చంపే హక్కు తనకు లేదు. ఆ దుస్సాహసం నేను చేయలేను. పాప తండ్రి ఎవరో తెలియదు. అయినా, పాప–తన పాప!......పాప జన్మాంతరం ఈ లోకాన్ని వీడి పోకూడదని నిశ్చయించుకుంది.

ఎన్నో బాధలు బరువులమధ్య నరక యాతన పడుతూ కాకులైన యీ లోకకుహరంలో–వచ్చే 'ఆశాకిరణం'తో జీవించసాగింది. తప్పుచేసిందొకరు–శిక్షను అనుభవించేది మరొకరు...అనే లోక సత్యానికి బలిగా బ్రతికింది. ఎక్కడో మిగిలి వున్న మానవత్వం ఆమెకు చేయూతనిచ్చింది. నవమాసాలు నిండగానే ప్రసవించింది...ఆడపిల్ల...ఆమె కళ్ళు మిళ మిళ మెరిశాయి.

మళ్ళీ వెనువెంటనే, కారు మేఘాల్లాంటి విషాదరేఖ అలుముకున్నాయి. మాతృవాత్సల్యం పొంగి పొర్లుతుంటే యిన్నిదినాలుగా అనుభవించిన కష్టనిష్ఠూరాలు క్షణంలో మరిచిపోయింది. కాని ఆ బిడ్డ తన లాగే కావడానికి వీలు లేదు...! ఎవరికైనా అప్పగిస్తే?...అయినా ఎవరు తీసుకుంటారు–పతిత ప్రసవించిన ఒక ఆడ శిశువును, కులటగా ముద్రపడిన తన బిడ్డ,నెవరు ఆదరించి చేరదీస్తారు.?

తిరుపతిలో తిరుగుతుండగా ఎవరో దంపతులు, తమకు సంతానం కలగాలని దేవదేవుణ్ని ప్రార్థించడం, పిల్లలకోసం వాళ్లు మ్రొక్కుకున్న మ్రొక్కులన్నీ విని యిదే సమయ మనుకుని పొత్తిళ్ళలో ఉన్న బిడ్డను బయట వారి కారు ముందు సీటులో పడుకోబెడుతుంటె చేతులు వణికాయి–హృదయం 'ఘోరమని' భీభత్సంగా ఘోషించింది...కాని తప్పదు, బిడ్డ భవిష్యత్తుకోసం కానీ పని చేయక తప్పదు.

వాళ్ళు రాగానే బెట్టు చాటుకు తప్పుకుందామె. వచ్చినదంపతులిద్దరూ, ఆ బంగారు బంతిలాంటి బిడ్డను అలా కాసేపు విభ్రాంతితో చూసి–ఆ తరవాత 'కమలనాభుడు తమకు వరప్రసాదంగా యిచ్చిన బిడ్డయే'నని తలచి, పాపతో తరలి పోయారు.

చెట్టుమాటున ఒదిగిన మాతృహృదయం ద్రవీభవించి, నయన జ్యోతులనుండి అశ్రుధార జాలు వారింది.

ఒంటరి, ఆడదాన్ని చూడగానే కామ కర్కోటకులు, ఊరుకో లేదు. చివరకు ఎంత కూడదనుకున్నా, మైథిలి పతితగానె మారింది–కాదు–మార్చింది ఈ పాడు లోకం. ఆపై లోకం మీద కసిబూని సాధించడానికి అందర్ని నమ్మించి, నాటక మాడి, వంచనచేసి లోకాన్నే దాసోహ మనిపించిన నెఱజాణగా మారింది.

అదృష్ట చక్రం తిరిగిపోయింది. క్రమంగా దనార్జన

అభరణములకు అతి శ్రేష్ఠమయినది.
డెక్కన్ డైమండ్స్
Pro : మచ్చి నటరాజన్ శెట్టి.
65-c, డైమండ్‌బజారు, తిరుచ్చిరాపల్లి-8.
DECCAN DIAMONDS
Prop :—MACHI NATARAJAN CHETTY
65, DIAMOND BAZAAR, TIRUCHIRAPALLI-8.




చక్కని అల్లిక.
* సరైన కొలత.
* తక్కువ ధర.
చిరకాల మన్నిక,
ఇవే
మా విశిష్టత.

అధికమే కావుండా ఆ చిరకాలంలోనె ప్రఖ్యాత నటిగా ఆసేతు హిమాచలంవరకు మారు మ్రోగింది. కాల ప్రవాహంతో బాటు బాహ్యమార్పులు మరెన్ని వచ్చినా కన్నబిడ్డను గూర్చి అంతరంగంలో మథన పడుతూనే ఉంది.

* * * *

రంగుల రాట్నంలా తిరుగుతూ, విలాసాల వింత హొయలతో రసిక హృదయాలను రంజింప చేస్తూ-లోకాన్ని ఆట బొమ్మగా ఆడిస్తూ మురిసి పోతూన్న నటి నీలాదేవిలోని మాతృహృదయం ఉప్పొంగి పురకలు వేసింది.

వాత్సల్యానికి కాణాచి-మమతికి ఆటపట్టు-అనురాగానికి పెన్నిధి-అమ్మ హృదయం. 'తననే విధి వంచనకు గురి చేసిన భగవంతుడు తన తనూజ సౌభాగ్యాన్ని కూడ దోచుకున్నాడు. అన్నింటా అశోపహతురాలుగా అధఃపాతాళానికి దిగ దార్చాడు.'-'భగవాన్!ఆడు గడుగున నన్నెందు కిలా చిత్రవధ చేస్తున్నావు...' క్షణం క్షణం నటింపచేస్తు ఆత్మ సౌభాగ్యాన్ని ఎందుకు దూరంచేశావు? చిరవకు నా రక్తాన్ని పంచుకుని పుట్టిన బిడ్డకైనా మధుర జీవితాన్నెందుకు ప్రసాధించక పోయావ్!...ప్రభూ! పసినాడు 'మైథి'లిగా ఎన్ని విన్న వింపులు వేడుకోళ్లు చేసుకునేదాన్ని...? ఎంత నిర్మల హృదయంతో ప్రార్థించేదాన్ని...! అయినా, యీ మైథిలిపై కరుణనెందుకు చూపలేక పోయావు-నా ముందేనా బిడ్డకి వైధవ్యమా! ప్రభూ!! నన్నింకా శిక్షించాలనే ఉందా! ఆడదానిగా పుట్టించడమే పెద్దశిక్ష-దాన్నే భరించలేని నాకు యింకా అదనపు శిక్షలు ఎందుకు ప్రభూ? కుమిలి కుమిలి ఏడుస్తున్న బిడ్డను అక్కున చేర్చి ఓదార్చే సంతృప్తయినా లేకుండా చేశావే! నన్నెందుకు బ్రతికించావ్?...యింకా ఎందుకు?-ఎవరి కోసం !?

ఎవరి కోసమైతే అనుక్షణం-ఆరాట పడి భరించలేని కష్టాన్ని భరించానో?...ఎవరి కోసమైతె ఆనాటిమాతృత్వానికి సంకెళ్లు వేశావో, ఆ బిడ్డకు వైధవ్యమా!! నా నివేదనలన్నీ తీరని కోరికలుగానే ఉంచి నిప్పులు కురిపిస్తున్నావా ప్రభూ! పవిత్ర జీవితానికి నోచుకో లేదు. పసిబిడ్డ అలన, పాలన చేపట్టలేదు. ఆమె సుఖాన్ని కన్నులార చూడలేదు-ఆత్మ సంతృప్తనేది అసలే లేదు. చివరకు బిడ్డగా ఆశించే అర్హతా లేదు. నన్ను కిరాతకురాలిగా మార్చావు. కానీ నాలోని మాతృహృదయాన్ని మార్చలేవు ప్రభూ!...మార్చ లేవు-నాకు బిడ్డ కావాలి! ఆమె సౌభాగ్యం కావాలి!' అంటూ అరచింది. వేదనా పూరితమైన అంతర్యంతో లీలాదేవి...కాదు...కాదు... ఆమెలోని మాతృమూర్తి 'మైథిలి'

అప్పుడే 'బెడ్డు'ను సమీపించిన డాక్టర్ ఆఖరు మాటలు విని తెలియక ఏమైనా కావాలేమో అనుకొని-ఏం కావాలి? నీలాదేవిగారూ...అన్నాడు సహజ కారుణ్యంతో. ఒకసారి డాక్టర్‌ను చూసింది. - ఆ చూపులో వేదన, నిర్లిప్తత తప్ప మరేమీ లేవు.

# చైనా దేశంలో దీపావళి పండుగ

* రచన: శ్రీ రాయప్రోలు వామనమూర్తి *

దివ్య కాంతుల్ని వెదజల్లుచూ గృహాలను కళకళ్లాడ జేసే పండుగల్లో దీపావళి ఒకటి. దీపావళి ఆబాల గోపాలాన్నీ ఆనంద డోలికల్లో ముంచివేస్తుంది. దీపావళి ఒకమతానికిగాని, ఒక ప్రాంతానికి సంబంధించినది గాక యావత్ భారతము జరుపుకునే పండుగల్లో ఒకటి. అయితే ఆయా ప్రాంతాల మతాచారాలను బట్టి ఒకో విధంగా జరుపుకుంటారు. మన దేశంలోవలె ప్రతీదేశమూ దీపావళిని వేర్వేరు సందర్భాలలో వాళ్ళ మతాచారాలనుబట్టి విభిన్న రీతులలో ఎంతో వైభవంగా జరుపుకుంటుంటారు.

మన పొరుగుదేశమైన చైనాలో వారి క్యాలెండరు సంవత్సరము ననుసరించి పన్నెండవనెల 23 వ తారీఖున దీపావళి ప్రారంభమవుతుంది. దీపావళి దగ్గరవుతున్న కొలది ఆబాలగోపాలం ఆ పండుగకోసం సర్వసన్నాహాలు చేసుకుంటారు. బాలబాలికల్లోను, యువతీయువకులలోనే కాక ఆబాలగోపాలంలోను ఈ పండుగ పురకలు వేస్తుండడంవల్ల ప్రతీవారు ఎంతో ఉత్సాహంగా వుంటూ తిరుగుతు ఒకరి సమాచారాలు ఒకరు తెలుసుకుంటుంటారు. దీపావళి నాటికి ప్రతివారు యిండ్లకు వెల్లలు వేయించి యిండ్లను కళకళ్లాడుచూ వుండేలా చేస్తారు. ద్వారాలదగ్గర రంగు రంగుల కాయితాలు అంటిస్తారు, ద్వారా బందాలు కటూ యిటూ మన జయవిజయుల్లాటి బొమ్మలుగీసి అంటిస్తారు. వీటిని చైనాభాషలో '[illegible]షెన్' అని అంటారు. 'లాభం–శుభం కలగాలి, 'ధనధాన్యసమృద్ధి కలగాలి' సుఖ సంపదలతోటి, 'దీర్ఘాయుష్మంతులు కావాలి' అనే వాక్యాలు ప్రతీ ద్వారబందాల కటూయిటూ అంటిస్తారు. 'నయాన్ హువా' అని ఒక్క చక్కని బొమ్మనుగీసి గుమ్మందగ్గర వుంచుతారు. మనదిష్టిబొమ్మలాగ.

చైనాలో కూడా మనదేశంలో లాగే వ్యాపారాలన్నీ మానివేస్తారు. క్రొత్తబట్టలు కట్టుకుంటూరు–బంధుమిత్రాదుల నందర్నీ పండక్కి కబుర్లు చెప్పుకుంటూ సహపంక్తిలో భోజనం చేయడం, దేవళ్ళకీ, పెద్దలకు కానుకలివ్వడం వారి యాచారం. వ్యాపారస్తులయితే పాత ఖాతా పుస్తకాలను తీసివేసి క్రొత్త వాటిని ఆనాడు మరల పెడతారు. మనదేశంలో వలె ఆనాడు చైనీయులు లక్ష్మీపూజను చాల ఘనంగా చేస్తారు. చైనాదేశంలో జరిగే పండుగల్లో కల్లముఖ్యమైన పండుగ దీపావళి, అందుకే అక్కడ రాజకీయంగా కూడా మంచిప్రాముఖ్యత వుంది. ప్రభుత్వం మూందురోజులు శలవుగా అక్కడ ప్రకటిస్తారు.

పండుగ మూడురోజులు మాత్రం చైనీయులు ఎక్కడా తెల్లని దీపాలను వెలిగించరు, తెలుపు విచారకరమని తెల్ల దీపాలు విచారాన్నే సూచిస్తాయని వారికో మూఢనమ్మిక. తమ తమ యిళ్ళను రకరకాల రంగుదీపాలతో చక్కగా అలంకరిస్తారు. ఆ మూడురోజులు దీపాలు వెలగనియిల్లంటూ వుండదు. ప్రభుత్వ భవనాలను, వీదులను కూడా దీపాలతో అలంకరించి వేస్తారు. అంటే ఎక్కడా చీకటి కనపడకుండా యా మూడురోజులు చేస్తారన్నమాట. ఈ సమయంలో తమకున్న దుఃఖాన్ని, విచారాన్ని మరచి ఆనంద డోలికల్లో ప్రతివారు తేలుతూ వుంటారు. రకరకాలరంగు కాగితాలతో చిన్న చిన్న, పెద్ద పెద్ద సర్పాలువలె చేసిరోడ్లమీద వదలి ఆడిస్తూ వుంటారు. అవి ప్రాకులాడుతూ అంటే నిజం పాములనే, అనుమానం ప్రతీ వారికి తప్పక కలిగి తీరుతుంది. మన పండుగల్లో విచిత్రవేషాలు వేసి ఆడడం ఎల్లా సరదానో వారికి ఆ రోజుల్లో పాములను దీసి ఆడించడం అంటే మహా సరద.

భూతప్రేత పిశాచాలవంటి దుష్టగ్రహాలు యిండ్లలోనికి రాకుండా వుండడానికి గాను 'మెన్–షెన్' (ద్వారపాలక) బొమ్మను చైనీయులు కడుతూ వుండేవారు, 'మెన్–షెన్' ఉన్న ఇంటికి యివి రావని అనాదినుంచి యిలా బొమ్మను కటుతూవుండడం వారితో అలవాటు వుండేది. కాలక్రమేణ అది మరుగున పడిపోయింది, అది మళ్ళీ క్రీస్తు శకం యేనిమదవ శతాబ్దం నాటికల్లా వెలుకత్తింది. దీనికి చైనీయులు ఒక చక్కని కథ చెపుతూ వుంటారు.

'తాయీ–త్సుంగ్' అనె చక్రవర్తి వుండే వారట. ఆయనకి–దెయ్యా, పిశాచాలన్న చాలభయమట, ఆయన కోసారి జాలజబ్బు చేసిందట. అసలే–తాను భయస్తుడే,

---

అది గమనించిన డాక్టర్ మళ్లీ అడిగాడు–'ఇందాక ఏమో అన్నారు–ఏం కావాలి మీకు!'–

'నాకా? నా కక్కవల్సింది మీరేమి యివ్వగలరు డాక్టర్, నా బిడ్డ నాక్కావాలి?–'అమ్మా' అని నిండుగా పిలిచే బిడ్డ కావాలి!–ఆమె సౌఖ్యం–సౌభాగ్యం కావాలి కాని... కాని అంతా అయిపోయింది. డాక్టర్!' అంటూ ఉద్వేగంతో ఏమో అనబోతుండగానే, సరాగాలుపలికే వీణ తీగె తెగినట్టు అనంతాన్ని దాచుకున్న గుండె భరించలేక ఆగిపోయింది.

పాపం! నీలాదేవి, 'ఆశోప హతురాలు' అని తెలియని డాక్టర్ విశ్రాంతి చెందినా తోటి మానవుడుగా రెండు కన్నీటిబొట్లు రాల్చాడు.